## బీఆర్ఎస్‌లో చేరిన నాగం తిరుపతిరెడ్డి



గోపాల్‌పేట, అక్టోబర్ 26 : రేవల్లి మండలంలోని నాగపూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్‌నేత నాగం తిరుపతిరెడ్డి గురువారం వనపర్తి నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సీఎం కేసీఆర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నాగం తిరుపతిరెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరడంపై పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

**వనపర్తి ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న నాగం తిరుపతిరెడ్డి**





**వనపర్తి ప్రజా ఆశీర్వాద సభకు వస్తున్న సీఎం కేసీఆర్‌కు మొక్కలు అందజేసి స్వాగతం పలుకుతున్న అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం, మాజీ ఎంపీ, బీఆర్ఎస్ నాయకుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి**

# వనపర్తి కేసీఆర్ నిరంజన్‌రెడ్డి

- **ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్**
- **వనపర్తికి సీఎం వరాల జల్లు**

వనపర్తి, అక్టోబర్ 26 (నమస్తే తెలంగాణ) : వనపర్తిలో గురువారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ వరాల జల్లు కురిపించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని వదిలిపెట్టకుండా మంత్రి నిరంజన్‌రెడ్డి తనతో చేయించుకున్నాడని సీఎం కేసీఆర్ స్పష్టం చేశా రు. డీ-8 కాల్వ కోసం వందసార్లు నా దగ్గరకు వచ్చాడంటే నిరంజన్‌రెడ్డి పట్టుదల ఎలా ఉందో చూడండంటూ.. వనపర్తి కేసీఆర్ నిరంజన్‌రెడ్డి అంటూ సీఎం కితాబిచ్చారు. అంతకుముందు మంత్రి నిరంజన్‌రెడ్డి ఆశీర్వాద సభలో మాట్లాడిన సందర్భంగా వనపర్తికి అవసరమైన మరికొన్ని పనులను మంజూరు చేయాలని సీఎం కేసీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. పశువైద్య కళాశాల మంజూరుతో వ్యవసాయ అనుబంధం మరింతగా బలపడు తుందని మంత్రి సీఎం దృష్టికి తీసుకొచ్చారు. అలాగే వనపర్తికి ఉత్తర భాగంలో మరో బైపాస్ రోడ్డును మంజూరు చేయాలని కోరారు. శ్రీరంగా పురం రంగనాయక స్వామి ఆలయం, వనపర్తి వేంకటేశ్వర ఆలయాన్ని అభివృద్ధి చేయాల్సి ఉందని, ఇందుకు నిధులు మంజూరు చేయాలని మంత్రి కోరారు. వీటన్నింటిపై సీఎం కేసీఆర్ సానుకూలంగా స్పందించారు. నిత్యం వనపర్తి అభివృద్ధి కోసం పరితపించే నిరంజన్‌రెడ్డి అడిగిన పనులన్నింటిని మంజూరు చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఎన్నికల అనంతరం పశువైద్య కళాశాల, బైపాస్ రోడ్డును ఇస్తామన్నారు. గతంలో కలెక్టరేట్ ప్రారంభో త్సవానికి వచ్చినప్పుడు దక్షిణ భాగంలో ఉన్న బైపాస్ రోడ్డును అడిగి మంజూరు చేయించుకున్నాడని సీఎం గుర్తు చేశారు. మళ్లీ ఉత్తర భాగంలోని బైపాస్ రోడ్డు కూడా పూర్తిచేస్తే...వనపర్తికి చాలా సౌకర్యవంతమవుతుందని నిరంజన్‌రెడ్డి ఆశపడుతున్నాడన్నారు. గతంలో ఇదే ఎన్నికల సభలో నిరంజ న్‌రెడ్డి ఉద్యమ వ్యవస్థాపక నాయకుడు, తనను ఎమ్మెల్యేగా గెలిపించే బాధ్యత మీది..ఆయనను పెద్ద స్థానంలో నిలబెట్టే బాధ్యత నాది అని హామీ ఇచ్చానని తెలిపారు. నిరంజన్‌రెడ్డిని మీరు ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. నేను వ్యవసాయ మంత్రిగా బాధ్యతలు అప్పగిస్తే ఐదేండ్లుగా అద్భుతంగా పని చేశాడన్నారు. ఈ ఎన్నికల్లో కూడా నిరంజన్‌రెడ్డిని గెలిపించే బాధ్యత మీపై ఉందని, భారీ మెజార్టీతో గెలిపించాలని సీఎం కోరారు.

## దారులన్నీ ప్రజా ఆశీర్వాద సభ వైపే..



**పాలిశెట్టిపల్లి నుంచి భారీగా తరలి వెళ్తున్న జనం**

ఉప్పునుంతల, అక్టోబర్ 26 : అచ్చంపేట పట్టణంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు నియోజకవర్గ నలుమూలల నుంచి ప్రజలు భారీగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని లింగాల, ఉప్పునుంతల, పదర, అమ్రాబాద్, అచ్చంపేట, బల్మూర్, వంగూర్, చారగొండ మండలాల నుంచి వేలాదిగా తరలివచ్చారు. నియోజకవర్గాల నుంచి బైక్‌లు, డీసీఎంలు, బస్సులు, ట్రాక్టర్లు తదితర వాహనాల్లో అచ్చంపేటకు చేరుకొని సీఎం కేసీఆర్ సభను విక్షించారు. యువతి, యువకులు డీజే సౌండ్‌లతో మహిళలు బతుకమ్మలు, ఆటపాటలతో నృత్యాలు చేస్తూ సభా స్థలికి చేరుకున్నారు. అచ్చంపేట పట్టణంలో ఎక్కడ చూసినా గులాబీమయంగా మారిపోయింది. పట్టణంలో బీఆర్ఎస్ జెండా, కారు నినాదంతో మార్మోగింది.

## గుండెలకెక్కిన అభిమానం





అమ్రాబాద్, అక్టోబర్ 26 : బీఆర్ఎస్‌పై అభిమానంతో గురువారం అచ్చంపేట పట్టణంలో జరిగిన ప్రజా ఆశ్వీరాద సభకు యువకులు తమ అభిమానం వెల్లువిరిసేలా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాల రాజు ఫొటోలను పచ్చబొట్టు రూపంలో గుండెలపై ముద్రించుకున్నారు. సీఎం కేసీఆర్, మంతి కేటీఆర్, గువ్వల బాలరాజు ఫొటోలను ముద్రించుకున్నారు. యువకుడు అచ్చంపేటలో మూడో వార్డుకు చెందిన విజయ్ కా గా మరో యువకుడు అదే గ్రామానికి చెందిన పర్వతాలు. వీరిద్దరు తమ నేతల ఫొటోలను ముద్రించుకోవడం తో అందరూ వారిని సభా స్థలిలో మె చ్చుకున్నారు. మరోసారి సీఎంగా కేసీఆర్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కావడం ఖాయమని నినాదాలు చేశారు.

### రైతు సంక్షేమానికి సీఎం కృషి



సీఎం కేసీఆర్ రైతులకు అడగకుండానే పెట్టుబడి సాయం అందించి ఆదుకున్నాడు. గతంలో సాగు పెట్టుబడి కోసం సావుకారి వద్దకు వెళ్లి అప్పులు చేసి ఇబ్బందులు పడేటోళ్లం. కానీ తెలంగాణ ఏర్పాడ్డాక రైతుల కష్టాలు గుర్తించిన సీఎం రైతు బంధు పథకాన్ని ప్రవేశపెట్టి ఏడాదికి ఎకరానికి రూ.10 వేలు అందజేస్తున్నాడు. మూడో సారి కూడా కేసీఆరే సీఎం అయ్యి ఏడాదికి ఎకరాకు రూ.16వేలు అందిస్తాడని మాకు నమ్మకం ఉంది.

**-ఉడుత పార్వతయ్య, అచ్చంపేట**

### దళితబంధుతో మా జీవితాల్లో వెలుగులు



అడగకుండానే దళితుల జీవి తాల్లో దళిత బంధు పథకం ద్వారా సీఎం కేసీఆర్ వెలుగులు నింపారు. గతంలో ఏపార్టీలు దళి తులను పట్టించుకున్న పాపన పోలేదు. దళిత బంధు ద్వారా ఒక్కొ కుటుంబానికి రూ.10లక్షలు అందజేసి వారికి ఆర్థిక భరోసా కల్పించారు. అలాంటి నాయకుడిని చూడటానికే అచ్చంనేటలో నిర్వహించిన సభకు వచ్చాను.

**-పానుగంటి శ్రీకాంత్, సింగారం**

### వంట గ్యాస్ ధరలు తగ్గిస్తే సంతోషం



కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరను కేవలం నాలుగు వందలకే అందిస్తానని బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ప్రకటించడం ఆనందంగా ఉంది. సబ్బండ వర్గాల బాగు కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారు. మహిళా సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసింది. ఈ సారి కారు గుర్తుకు ఓట్లేసి గువ్వల బాలరాజును గెలిపిస్తాం.. బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తేనే అన్ని వర్గాల వారు బాగుపడుతారు.

**-పీట్ల జ్యోతి , సింగారం**

### సీఎంకు జీవితాంతం రుణపడి ఉంటాం



సీఎం కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటాం. దివ్యాం గులకు గతంలో అరకొర పింఛ న్ వచ్చేది. దీంతో బతుకు బండి నడపాలంటే చాలా ఇబ్బందులు పడేటోళ్లం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక దివ్యాంగులకు రూ.2వేల పింఛన్ ఇచ్చి ప్రభుత్వం ఆదుకుంది. ఈ సారి బీఆర్ఎస్ గెలిస్తే పింఛన్ రూ.5 వేలు చేస్తామంటున్నారు. దీంతో మేము ఎవరిపై ఆధారపడి జీవించొచ్చు.

**- ఆంజనేయులు, దివ్యాంగుడు, అచ్చంపేట**

### నాకు పెద్ద కొడుకు కేసీఆరే



నాకు ఇద్దరు కొడుకులు.. వారికి పెళ్లిండ్లు చేశాక ఇంటి నుం చి బయటికి వెళ్లిపోయారు. భార్య కూడా చనిపోయింది. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఆసరా పింఛన్‌తో జీవనం కొనసాగిస్తున్నాను. నాలాంటి పేదవారికి సీఎం కేసీ ఆర్ పెద్ద కొడుకులాంటి వాడు. వృద్ధుల పాలిట కనిపించే దేవుడు కేసీఆర్. అందుకోసమే ఆయనిని చూడటానికే మూడు చక్రాల రిక్షాతో సభకు వచ్చాను.

**- నూర్ అహ్మద్, వనపర్తి**

### మంచి తనానికి మారుపేరు సీఎం కేసీఆర్



దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయి. తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడంతో ఎంతో అభివృద్ధి చెందుతున్నాయి. గతంలో కాంగ్రెస్ పాలకులు మమ్మల్ని ఓటు బ్యాంకుగానే వాడుకున్నారు. ఇన్ని చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి గిరిజనులంతా అండగా నిలుస్తాం. సీఎంను చూడటానికి వనపర్తికి బైక్‌పై వచ్చాను

**- సక్రునాయక్, కాశీంనగర్‌తండా, వనపర్తి మండలం**

### సీఎంను చూడటానికే సభకు వచ్చా..



గతంలో నేను ఆర్మీ ఉద్యోగం చేస్తూ జమ్మూకాశ్మీర్‌లో ఉండేవాడిని. ఉమ్మడి రాష్ట్రంలో ఎంతో మంది సీఎంలను చూశాను. కానీ తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ చావు అంచుల దాకా వెళ్లి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారు. రాష్ట్రంలో అభివృద్ధి లక్ష్యంగా సీఎం కేసీఆర్ అలుపెరగకుండా నిరంతరం పోరాటం చేస్తున్నారు. అలాంటి పోరాటయోధుడిని చూడటానికి సభకు వచ్చాను.

**- బీ. రాంచంద్రయ్య, మాజీ ఆర్మీ ఉద్యోగి, 2వ వార్డు వనపర్తి**

### అభివృద్ధికి మారుపేరు 'తెలంగాణ'



దేశంలోని ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి తెలంగాణలో జరిగింది. రాష్ట్రంలో కాకుండా వనపర్తి నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసింది మంత్రి నిరంజన్ రెడ్డి. గతంలో సాగునీరు లేక పొలాలు బీడు బారిపోయేవి.. కానీ ప్రస్తుతం పుష్కలంగా నీళ్లు ఉండడం తో పంటలు సమృద్ధిగా పండుతున్నాయి. ఇవే కాకుండా దివ్యాంగులకు రూ.4016 పింఛన్ ఇస్తూ మమ్మల్ని ఆదుకుంటున్నారు.

**-మద్దిలేటి తిరుపతయ్యచారి, దివ్యాంగుడు, వెంకటాపురం, వనపర్తి మండలం**